# తాడేపల్లిగూడెం పట్టణ ప్రజలకు సీఐ ఆదిప్రసాద్ విజ్ఞప్తి



- తాడేపల్లిగూడెం పట్టణ ప్రజలు టౌన్ పోలీస్ సిబ్బందికి సహకరించాలి
- పట్టణంలో మాదకద్రవ్యాల విక్రయాలపై 9440796611 నెంబర్ కు సమాచారం అందించాలి
- యువత గంజాయి, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి
- ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి
- తాడేపల్లిగూడెం పట్టణ అన్ని రంగాల వ్యాపారస్తులు తమ వ్యాపారాలను సకాలంలో పూర్తి చేసుకోవాలి
- సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా ఉంచాం
- ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ | డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ | తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | ఏలూరు

# గ్రామాల్లో పల్లె పండుగ

## కేశవరంలో రూ 44. 60 లక్షలతో అభివృద్ధి పనులు



**మండపేట. పెన్ పవర్. మే 25:**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం తలపెట్టిన "పల్లె పండుగ" కార్యక్రమంతో గ్రామాల్లో అభివృద్ధి వెలుగులు విరజిమ్ముతుందని అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగామండలంలోని కేశవరంలో 44 లక్షల 60 వేల రూపాయలతో 8 పనులకు ఎమ్మెల్యే వేగుళ్ళ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనకబడిందన్నారు.
రాష్ట్రం మరో పదేళ్ల వెనక్కి వెళ్లిందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో వచ్చిన కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రం పురోగమిస్తోందన్నారు. అనంతరం కేశవరం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కంటిపూడి శ్రీను, కర్రి తాతరావు, జి.ఈశ్వరరావు, కందుకూరి రాంబాబు, వై.జాన్ సుందర రావు, ఆళ్ళ రాజబాబు, ఉండమట్ల శివయ్య, ఉండమట్ల రామరావు కర్రి కాశీకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూద క్రీడలకు బానిస కావద్దు!

## కుటుంబాలను చిందరవందర చేసుకోవద్దు

- రంపచోడవరం, డిఎస్పి సాయి ప్రశాంత్






**రాజవొమ్మంగి పెన్ పవర్ మే25**
రాజవొమ్మంగి మండలం కిమ్మలగెడ్డ అటవీ ప్రాంతంలో జూద క్రీడలు నిర్వహిస్తున్నట్లు రంపచోడవరం డిఎస్పి కి సమాచారం రావడంతో జూద క్రీడల స్థావరంపై పోలీసులు దాడి చేయగా 14 మందిని అరెస్టు వారి వద్ద నుంచి 1,95,000 నాగది స్వాధీనం 19 ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలింపు చేసినట్లు రంపచోడవరం డిఎస్పి శనివారం రాత్రి మీడియా సమావేశంలో వెల్లడించారు ఏజెన్సీ ప్రాంతంలో జూద క్రీడలకు బానిసలై వారి కుటుంబాలను చిందరవందర చేసుకోవద్దని డిఎస్పీ హెచ్చరించారు మైదాన ప్రాంతాల నుంచి ఏజెన్సీలో జూద క్రీడలకు ఆర్గనైజింగ్ చేసేవారు మాత్రమే లాభం పొందుతారని మిగతావారు దినవారు కూలి పనిచేసి 200 నుంచి 500 రూపాయలు కుటుంబం కోసం కష్టపడి జూద క్రీడల్లో పెడుతున్నారని జూదానికి దూరంగా ఉండాలని ఎక్కడైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిపితే రంపచోడవరం డిఎస్పి కార్యాలయానికి ఫోన్ చేసి ప్రదేశమును వివరాలు తెలిపితే తక్షణమే పోలీస్ సిబ్బందితో దాడులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు మాకు తెలిపిన వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## రేషన్ వాహనాలను రద్దు పట్ల

# రేషన్ డీలర్లు హర్షం


**మండపేట. పెన్ పవర్.మే 25 :**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించే ప్రక్రియలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందనీ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. రేషన్ సరుకుల పంపిణీ విధానంపై చర్చించి జూన్ నుంచి రేషన్ సరుకులను రేషన్ షాపుల ద్వారానే పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ లు క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించారాన్నారు. ఈ నిర్ణయంతో మండపేట నియోజకవర్గంలో ఉన్న రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మండపేట పట్టణం మండపేట రూరల్ నుంచి రేషన్ డిపో డీలర్లు ఆదివారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ వైభవం తీసుకొచ్చినందుకు పలువురు డీలర్లు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ అధిక శాతం ప్రజలు రేషన్ దుకాణాల వద్దే సరకులు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. కార్డుదారులందరికీ చౌకబియ్యం అందించడానికి డిపో డీలర్లు కృషి చేయాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులకు మాత్రమే రేషన్ డోర్ డెలివరీ జరుగుతుందని ఎమ్మెల్యే వేగుళ్ళ వివరించారు. బియ్యం అక్రమ రవాణా పూర్తిగా అరికట్టే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇంటింటికీ బియ్యం కార్యక్రమం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు గోశాల ప్రసాద్, బత్తుల గణపతి, మామిడి శ్రీను, రామిశెట్టి వీర్రాజు, టి. అచ్యుతరావు, అనురాధ, అనసూయ, మండపేట పట్టణం మండపేట రూరల్ నుంచి రేషన్ డిపో డీలర్లు పాల్గొన్నారు.



## కుళ్ళిన కోడి వ్యర్థాలను తరలిస్తున్న

# వ్యక్తి అరెస్ట్, వ్యాన్ సీజ్

**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 25:**
చేపల చెరువులలో వేసేందుకు కుళ్ళిన కోడి వ్యర్థాలను తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి, ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వర రావు ఆదివారం తెలిపారు. ముందుగా రెవెన్యూ డిపార్ట్మెంట్, ఫిషరీస్ డిపార్ట్మెంట్ లకు అందిన సమాచారం ఉండటంతో స్థానిక పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు కుళ్ళిన కొడి వ్యర్థాలు తరలిస్తున్న వ్యాన్ ను తిరుమాలి అడ్డురోడ్డు ప్రాంతంలో పట్టుకోవడం జరిగింది. కుళ్ళిన కోడి వ్యర్ధపదార్థాలు ట్రాన్స్పోర్ట్ చేస్తున్న వాహనాన్ని సీజ్ చేసి, దుర్వాసన వ్యాప్తి చెం దడంతో వ్యర్ధ పదార్థాలు వలన వ్యాధులుఏలేశ్వరం ఎస్సై గారికి మరియు.. ఫిషర్ ఇన్స్పెక్టర్ వారికి మరియు రెవెన్యూ డిపార్ట్మెంట్ వారికి రాబడిన సమాచా రంపై ఎస్సై గారు సిబ్బంది మరియు ఫిషరీస్ రెవెన్యూ అందరూ కలిసి ఈరోజు ఉదయం కుళ్ళిన కోడి వ్యర్ధపదార్థాలు ట్రాన్స్పోర్ట్ చేస్తున్న వాహనాన్ని సీజ్ చేసి సదరు . వ్యర్ధ పదార్థాలు వలన వ్యాధులు ప్రభల్లే అవకాశం ఉన్నందున వాటిని ఏలేశ్వరం . క్వారీపేట లో ఉన్న. డంపింగ్ యార్డ్ లో . పాతి పెట్టడం అయింది సదర్ విషయంపై ఏలేశ్వరం పోలీస్ స్టేషన్లో డ్రైవర్ అయినా ఏనుగు హేమంత్ రావికంపాడు గ్రామం తొండింగి మండలం అను ఆసామిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడమైనది వాహనాన్ని సీజ్ చేయడమైనది. ప్రభల్లే అవకాశం ఉన్నందున వాటిని ఏలేశ్వరం క్వారీపేట లో ఉన్న డంపింగ్ యార్డ్ లో పాతి పెట్టడం అయింది. సదర్ విషయంపై ఏలేశ్వరం పోలీస్ స్టేషన్లో డ్రైవర్ అయిన ఏనుగు హేమంత్ రావికంపాడు గ్రామం తొండింగి మండలం అను ఆసామిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడమైనది వాహనాన్ని సీజ్ చేయడమైనదని పోలీసులు తెలిపారు.



## పాపికొండల విహారయాత్ర బోట్లలో

# ఆకస్మికంగా తనిఖీ

## దేవీపట్నం ఎస్సై షరీఫ్



**దేవీపట్నం,పెన్ పవర్,మే25:**
దేవీపట్నం మండలంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం గండి పోచమ్మ ఆలయం వద్ద ఉన్న పాపికొండల విహారయాత్ర బోటింగ్ పాయింట్ వద్ద దేవీపట్నం ఎస్సై షరీఫ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దేవీపట్నం ఎస్సై మాట్లాడుతూ ఐదు బోట్లలో 296 మంది పర్యాటకులు పాపికొండలు విహారయాత్రకు వెళ్లారని మీడియాకి తెలిపారు. ఎస్సై పర్యాటకులతో మాట్లాడుతూ అందరూ లైఫ్ జాకెట్స్ తప్పనిసరిగా ధరించాలని,బోట్లలో ప్రయాణించే పర్యాటకులు అసాంఘిక కార్యకలాపాలు చేపట్టకూడదని ఆదేశించారు. పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి బాధ్యత బోటు యాజమాన్యం వహించాలని అన్నారు. ఈ తనిఖీలో భాగంగా ఏపీ టూరిజం శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం బెల్ట్ షాపులపై దాడి

## 13 విస్కీ మద్యం సీసాలు పట్టివేత

### దేవీపట్నం ఎస్సై షరీఫ్..



**దేవీపట్నం,పెన్ పవర్, మే25:**
దేవీపట్నం మండలంలోని నేలకోట గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం బెల్ట్ షాపులపై దేవీపట్నం ఎస్సై షరీఫ్ దాడులు నిర్వహించారు. దేవీపట్నం ఎస్సై మాట్లాడుతూ నేలకోట గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించగా 13 విస్కీ మద్యం సీసాలను,ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. మండలంలో అక్రమ బెల్ట్ షాపులు నిర్వహించిన,నాటు సారా విక్రయాలు చేసిన కేసు నమోదు చేసి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. గ్రామాలలో ఉన్న చదువుకున్న యువకులు,చదువు పట్ల శ్రద్ధ వహించి,తమ గ్రామాలలో జరుగుతున్న అక్రమ లను తమ దృష్టికి తీసుకురావాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై తెలిపారు.



## అకాల వర్షాలకు మామిడి రైతులకు

# అకాల దెబ్బ..



### పెట్టుబడి ఖర్చులు రాక మామిడి రైతులు ఆందోళన....

### గిట్టుబాటు ధర లేక రైతులు వద్ద కుళ్ళుతున్న మామిడి పంట..



**దేవీపట్నం,పెన్ పవర్, మే25:**
దేవీపట్నం మండలంలో పలు గ్రామాలలో అకాల వర్షాలు కొరవడంతో మామిడిపంట రైతులు తీవ్ర నష్టానికి గురై ఆందోళన చెందుతున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి సహాయం లేక,కనీస గిట్టుబాటు ధర లేక మామిడి రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
**ఎకరాకు వేళలో పెట్టుబడి...** ప్రతి సంవత్సరం పూత పూసింది మొదలు. కాయలు కోతకు వచ్చే వరకు తమిళ్ రైతులు పెట్టుబడి రూపంలో 25వేల నుంచి 30 వేల వరకు ఖర్చు చేస్తున్నారు.అయినా వాతావరణ పరిస్థితులు అనుకూలించక పూత రాలటం,అకాల వర్షాలు,వడగండ్ల వానలు దిగుబడిని చాలా వరకు దెబ్బతీస్తున్నాయి. ఫలితంగా ఏటా మామిడి రైతులకు నష్టాలు మిగులుతుండగా,ఈసారి కూడా పరిస్థితి అలాగే ఉందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కనీసం పెట్టుబడును కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు.
**అకాల వర్షాలతో మామిడి రైతులకు నష్టం..** ఇప్పటికే మామిడి పండ్ల సీజన్ నడుస్తుండడంతో చాలాచోట్ల కాయలు కోతకు వచ్చాయి.ఈ క్రమంలోనే ప్రతిరోజు అకాల వర్షాలు రావడంతో పంటలు దెబ్బతిన్నాయి.ఇందులో ప్రధానంగా కోతకు వచ్చిన మామిడికాయలు నేలపడ్డాయి.ఎదురుగాలులు వానకు నష్టం మరింత ఎక్కువైంది. ఏజెన్సీ మండలాలలో కురిసిన వర్షానికి చాలా చోట్ల మామిడి పంటలు దెబ్బ తిన్నాయి. చెట్లకు ఉన్న కాయలన్ని నేల రావడంతో అన్నదాతల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. మామిడి రైతులు పెట్టుబడులకు బ్యాంకుల నుండి,పెట్టుబడిదారుల నుండి వడ్డీలకు రుణాలు తెచ్చి పెట్టుబడులు పెట్టామని,కనీసం పెట్టుబడును కూడా రాలేదని మామిడి రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





# 122వ మన్ కీ బాత్

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మే 25:**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించే మన్ కీ బాత్ 122వ కార్యక్రమాన్ని తాడేపల్లిగూడెం పట్టణంలోని బిజెపి నాయకులు ఆదివారం వీక్షించారు. బిజెపి పట్టణ కార్యాలయం వద్ద అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ మన్ కీ బాత్ కార్యక్రమం 10 ఏళుగా జరగడం అభినందనీయమ ని , దేశ వ్యాప్తంగా అనేక మంది ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తున్నారని తెలిపారు. దేశంలో




పురుషులతోపాటు , మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. మన్ కి బాత్ జిల్లా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ సింధూర్ విజయంలో కృషి చేసిన భారత దేశ సైనికులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదపోలు వీరరాఘవులు , కో కన్వీనర్ రామగాని సత్యనారాయణ మాట్లాడారు. పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు , వై వెంకట లక్ష్మి , భీమవరపు వెంకటేశ్వరరావు , లచ్చిరెడ్డి సత్యనారాయణ , మోటూరు వెంకటరత్నం , తుమ్మరాడ చిన్న , ఉండవల్లి రామకృష్ణ రొక్కాల నాగ బుజ్జి , వర్దినిడి వరదరాజు , గుగ్గిలపు రాజు , ఎలిశెట్టి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


# డా.చక్రవర్తిని సన్మానించిన గంటా కృష్ణ



**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 25:**
కందికట్ల వర కుమార్, శ్రీదేవి కిరణ్ దంపతుల కుమారుడు కందికట్ల షారోన్ చక్రవర్తి ఇటీవల ఎంబిబిఎస్ లో మెడిసిన్ పూర్తిచేసి, భీమవరం యుపిహెచ్సి లో మెడికల్ ఆఫీసర్ గా ఉద్యోగ భాద్యతలు నిర్వర్తిస్తున్నారు. షారోన్ చక్రవర్తి అమ్మమ్మ తాడిపూడి గ్రామవాసి. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు గంటా కృష్ణ తాడిపూడి గ్రామం తరపున క్రైస్తవ సహవాస ట్రస్ట్ చర్చ్ ఫాస్టర్ పి.ఎపఫ్రా ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్ద పిట్టా వెంకట్రావు, విశ్రాంత డీఎస్పీ బి.బ్రహ్మయ్య, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా డీఎస్సీ ఎస్ జి టి మోడల్ టెస్ట్ నిర్వహణ

**కాకినాడ.పెన్ పవర్ మే 25 :**
కాకినాడ –విద్యుత్ నగర్ శ్యామ్ ఇనిస్ట్యూట్ నందు ఆదివారం డీఎస్సీ ఎస్ జి టి ఎస్ ప్రేయర్మెంట్ కి ఉచిత మెగా గ్రాండ్ డీఎస్సీ ఎస్ జి టి మోడల్ టెస్ట్ జరిగింది. యంగ్ మైండ్స్,శ్యామ్ ఇన్స్టిట్యూట్, పి ఆర్ టి యు ఏపీ వారు సంయుక్తంగా నిర్దిష్టలైన



ఉపాధ్యాయులతో ఈ మోడల్ టెస్టును రూపొందించి నిర్వహించడమైనది. ఈ టెస్ట్ రాసినందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి మరియు ఇతర జిల్లాల నుండి అనుహుమైన రీతిలో విద్యార్థులు హాజరై ఈ పరీక్షను రాయడం జరిగిందని యంగ్ మైండ్స్ అధ్యక్షులు వాకాడ వెంకటరమణ (చిన్న మాస్టర్ ) తెలియజేశారు. పి ఆర్ టి యు కాకినాడ జిల్లా అధ్యక్షులు చింతాడ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఈ పరీక్షకు హాజరైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ పరీక్ష రాయడం వలన వారు ఏ చాప్టర్లో వీగ్గ ఉన్నారో అంచనా వేసి సరిదిద్ది కోవడానికి ఈ మోడల్ పరీక్ష ఎంతగానో దోహదం చేస్తున్నది తెలిపారు. ఈ పరీక్షకు 566మంది హాజరయ్యారని తెలిపారు. కీని వేసు వెంటనే ఇవ్వడం జరిగిందని తెలిపారు. శ్యామ్ ఇన్స్టిట్యూట్ కాకినాడ శ్యామ్ మాట్లాడుతూ ఈ పరీక్ష పేపరు ప్రఖ్యాతిగా నిర్వహించే పరీక్షకు నమూనా వంటిదని 28 న రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ పరీక్ష నిర్వహిస్తామని శ్యామ్ ఇనిస్ట్యూట్ ఆచార్య ఏపీపీ ని డౌన్లోడ్ చేసుకుని ఈ పరీక్షను వ్రాయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ సీఈఓ శ్రీనివాస్ నేషనల్ అవార్డు తోటకూర సాయి రామకృష్ణ, ఏజీవి సుబ్బారావు,వి మనోహర్,ఏవి రమణ,సిహెచ్ రాజవరహాలు,తదితరులు పాల్గొన్నారు.

# సినీ పరిశ్రమ వివాదాల్లోకి లాగొద్దు

## మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి

**కాకినాడ.పెన్ పవర్ మే 25 :**
ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన హరిహర వీరమల్లు చిత్రం విడుదల కాకుండా తనతో పాటు కొంతమంది సినీ నిర్మాతలు కుట్ర పన్నారంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జూన్ 1వ



తేదీ నుండి సినిమా థియేటర్లు బంద్ చేయాలన్న ప్రతిపాదన సినీ పరిశ్రమ, థియేటర్ యజమానులకు,ఎగ్జిబిటర్లకు సంబంధించిన అంతర్గత వ్యవహారమని ద్వారంపూడి పేర్కొన్నారు. దీనితో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన చెప్పారు. పూర్తిగా సినీ పరిశ్రమకు సంబంధించిన వ్యవహారం లో నిర్మాతల మండలి ప్రతినిధి నట్టి కుమార్ చేసిన వ్యాఖ్యలను ఏమాత్రం ధ్రువీకరించుకోకుండా కొన్ని మీడియా సంస్థలు తన పేరును వాడి అనవసర రాద్ధాంతం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఈ వివాదంలో తన పాత్ర పై ఏదైనా ఆధారాలు ఉంటే చూపించి విమర్శలు చేయాలని ఆయన హితవు పలికారు. నిజ నిర్ధారణ చేసుకోకుండా సినీ పరిశ్రమ వివాదంలోకి తనను లాగడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఇటీవల కాలంలో సినీ పరిశ్రమకు చెందిన ఏ ఒక్కరిని తాను కలవలేదని ఆయన స్పష్టం చేశారు చేసిన ఆరోపణలు రుజువు చేయగలరా అని ద్వారంపూడి నిలదీశారు. రాజకీయాల్లో ఉన్నాననే అక్కసుతో ఏదో ఒక వివాదంలోకి లాగి తప్పుడు విమర్శలు చేయడం అబద్దాన్ని నిజం చేసేలా పదేపదే ప్రసారం చేయడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. జూన్ 1వ తేదీ నుంచి థియేటర్ల బంద్ కు సంబంధించిన అంశంతో సహా ఏ ఒక్క సినీ పరిశ్రమ విభాగంలో తన పాత్ర లేదని ద్వారంపూడి మరోసారి స్పష్టం చేశారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని ద్వారంపూడి హెచ్చరించారు.

# కపర్ది ఆశయ సాధనకు పోరాడాలి

## ఏఐటీయూసీ నేతల పిలుపు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మే 25:**
అమరజీవి ఎంవిఎన్ కపర్ది ఆదర్శాల స్పూర్తితో కార్మిక హక్కుల కోసం ఉధృత పోరాటాలు సాగించాలని ఏఐటీయూసీ నాయకులు పిలుపు ఇచ్చారు. కపర్ది 44 వ వర్ధంతిని ఏఐటీయూసీ తాడేపల్లిగూడెం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ డిపోవద్ద ఎంప్లాయిస్ యూనియన్ ఆవరణలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి సోమరాజు ఏఐటీయూసీ పతాకాన్ని ఎగురవేశారు. కపర్ది విగ్రహానికి ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి మద్దుకూరి కోటేశ్వరరావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు పూలమాలలు వేశారు. కపర్ది అమర్ రహే, సాధిస్తాం కపర్ది ఆశయాలను అంటూ పెద్ద పెట్టిన నినాదాలు చేశారు.ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ 1940 వ దశకంలో కపర్ది గుంటూరు కళాశాల విద్యార్థిగా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారని , చదువు పూర్తి చేసిన తర్వాత కొల్లేరు రైతు ఉద్యమం ద్వారా ప్రజా జీవితంలో ప్రవేశించారని వివరించారు.బ్రిటిష్ నిర్బంధ కాండను ఎదిరించిన కపర్ది 1943 లో తాడేపల్లిగూడెం లో కార్మికోద్యమానికి పునాది వేశారన్నారు. నాలుగు దశాబ్దాలపాటు పట్టణంలో పలు కార్మికసంఘాలను ఏర్పాటు చేసి వారి హక్కుల కోసం ,సంక్షేమం కోసం నిరంతరం పోరాడారని , కార్మికుల జీవితాల్లో వెలుగు తెచ్చారన్నారు. తాడేపల్లి గూడెం మునిసిపల్ రాజకీయాల్లో ముఖ్యపాత్ర పోషించారని, పట్టణంలో ప్రముఖ నాయకుల రాజకీయ ఎదుగుదలలో కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు.




కపర్ది ఆశయాల స్పూర్తితో అసంఘటిత రంగ కార్మికుల, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం పట్టుదలతో పోరాడాలని సోమసుందర్ పిలుపు ఇచ్చారు. ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ 1944 లో ప్రైవేటు బస్సు కార్మికుల యూనియన్ స్థాపించి రూట్ల జాతీయకరణ కోసం కపర్ది సాగించిన పోరాటం ఫలితంగానే ఏపీఎస్ ఆర్టీసీ ఆవిర్భవించిందని అన్నారు. ఖాళీగా ఉన్న తాడేపల్లిగూడెం విమానాశ్రయ భూముల్లో పేదలకు ఇళ్లు వేయించి వారికి గూడు కల్పించిన ఘనత కూడా కపర్ది కే దక్కుతుందన్నారు. పట్టణంలోని అన్ని కార్మిక సంఘాలకు ఆద్యుడు కపర్ది గారేనని అన్నారు.ఏఐటీయూసీ ఏరియా కమిటీ కార్యదర్శి , కపర్ది మనుమడు మందలపర్తి హరీష్ మాట్లాడుతూ గత కొద్దికాలంగా వివిధ కార్మిక సంఘాల కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల కపర్ది కృషిని , వారి గొప్పతనాన్ని తెలుసుకోగలిగానని అన్నారు. ఏఐటీయూసీ ఏరియా కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ , సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళింగ లక్ష్మణరావు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, తదితరులు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ కపర్ది ఆశయాల సాధనకు కార్మికవర్గం పోరాడాలని అన్నారు. కార్యక్రమంలో కపర్ది కుమారుడు ఎం.జగన్మోహన్ , ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కే.శ్రీను , తానేటి బుచ్చిబాబు, కొల్లూరి శ్రీనివాస్, వెంకటరత్నం, నల్లూరి శ్రీనివాసరావు, వై .శివకుమార్, ఎన్. వెంకట్రావు, ప్రవీణ్, పోతుల రాము , ఏరియా భవననిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు దువ్వా శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు కోడె సాయి బాలాజీ, ఏఐటీయూసీ నాయకులు అల్లం కుమారస్వామి, ముత్యాల జగదీష్, కొడమంచిలి చంద్రరావు, మార్లపూడి కాటం రాజు , ఉప్పాటి నాగరాజు, తాడికొండ కనక మహాలక్ష్మి, జి.సురేష్, కుమారి , పార్వతీ, రాంబాబు , తాడేపల్లి వెంకటేష్, ఎన్.శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ కాన్వెంట్ పూర్వ విద్యార్థుల సేవలు ఆదర్శనీయం

## ఎమ్మెల్యే వనమాడి

**కాకినాడ, పెన్ పవర్ మే 25:**
రెడ్ కాన్వెంట్ పూర్వ స్టూడెంట్స్ సేవలు అభినందనీయమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) అన్నారు. రెడ్ కాన్వెంట్ లేకపోయినా ఆనాడు విద్యను అభ్యసించిన విద్యార్థులంతా కలిసి ఒక ట్రస్టు ఏర్పడి విద్యా, వైద్య, ఉపాధి వంటి రంగాలకు ఉచిత సేవలు, సహాయం చేయడం పట్ల వనమాడి సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం డాక్టర్ బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్ ఆవరణలో గల రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ (1978) ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఒక దివ్యాంగునికి 3చక్రాల సైకిల్ (ట్రై సైకిల్), స్వయం ఉపాధి పథకంలో భాగంగా నలుగురు మహిళలకు కుట్టు మిషన్లు, ముగ్గురు విద్యార్థులకు సైకిళ్లను ఎమ్మెల్యే కొండబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రెడ్ కాన్వెంట్ పూర్వ విద్యార్థులు కాకినాడ, పరిసర ప్రాంత ప్రజలకు అందిస్తున్న సేవలు మరువలేనివని, వీరిని స్ఫూర్తిగా తీసుకోని సేవలను ఇంకా విస్తృత పరచాలని ఎమ్మెల్యే వనమాడి ఆకాంక్షించారు. ఈ సేవలను కాకినాడ ప్రజలు, ప్రభుత్వం గుర్తుంచుకుంటారన్నారు. వీరి సేవలు విస్తృత పరిచే విధంగా కాకినాడలో ఒక స్థలాన్ని ప్రభుత్వం తరుపున అందించేందుకు సహకరిస్తామని




ఎమ్మెల్యే చెప్పారు. ట్రస్ట్ అధ్యక్షుడు బాదం బాలకృష్ణ మాట్లాడుతూ మా పూర్వ విద్యార్థులు అందరూ ప్రస్తుత సమాజావసరాలకు తగినట్టుగా సేవా కార్యక్రమాలు చేయడానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. ట్రస్టు సేవలకు స్థలం అందించేందుకు సహకరిస్తానని చెప్పిన ఎమ్మెల్యే వనమాడికి బాదం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ట్రెజరర్ డివిఆర్ జగన్నాథం. సీమకుర్తి పాపారావు, తాళ్ళూరి శ్రీనివాస రాజు, వేదుల మధు, టి పద్మనాభం, వివి రామ్ చరణ్, కుమార్, ఎం జనార్ధన్, టి సత్య శ్రీనివాసరావు, ఆకుల సరళ తదితరులు పాల్గొన్నారు.

# వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

**ఆత్రేయపురం పెన్ పవర్ మే 25**
కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంలో చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలివై యున్న స్వయంభు క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు వేలాది గా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఆదివారం వేకువ జామున ఆలయ సన్నిధిలో స్వామి వారి మేలుకొలుపు సేవ, అలంకరణోత్సవం, సుప్రభాత సేవ ఆలయ అర్చకులు అత్యంత వైభవం గా నిర్వహించారు. అమ్మవారి వసంత మండపంలో సుప్రభాత సేవ కళ్యాణ మహోత్సవం లో అత్యధిక సంఖ్యలో





భక్తులు పాల్గొన్నారు. ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మించే శ్రీ వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి పెద్దకాకాని గ్రామానికి చెందిన కొంద్ర గంట రవి, వర మల్లేశ్వరి దంపతులు 1,00,116 రూ, విరాళంగా అందజేశారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించగా, ఆలయ సూపరిండెంట్ పి. రాంబాబు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

# రైతు, తల్లుల ఖాతాలలో జమ

**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,మే 25:**



అన్నదాత సుఖీభవ, తల్లికి వందన పథకాలు జూన్ 12వ తేదీన కూటమి ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ తెలిపారు. ఆదివారం జీలుగుమిల్లిలో జిఎస్ఎమ్ గార్డెన్ లో మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి సన్న చిన్న కారు రైతులకు ఏడాదికి అన్నదాత సుఖీభవ పథకంలో 20వేల రూపాయలు ఇవ్వనున్నారు. ఇందులో కేంద్రం పీఎం కిసాన్ నిధులు 6 వేలు రూపాయలు కలిసి ఉంటాయి అని అన్నారు . జూన్ 12న మొదట విడతగా డబ్బులు నేరుగా రైతులు ఖాతాలో జమ అవుతుందని అన్నారు. తల్లికి వందనం పథకంలో ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వనున్నట్లు తెలిపారు .ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం వర్తించనున్నట్లు తెలిపారు. తల్లికి వందనం పథకం కోసం ఇప్పటికే బడ్జెట్లో 9,407 కోట్ల రూపాయలు కూటమి ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విడతల వారీగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.

# బాధిత కుటుంబానికి అండగా టీడీపీ

**రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సత్తిబాబు కుటుంబానికి రూ 5 లక్షల పరిహారం**

**మండపేట. పెన్ పవర్.మే 25 :**
ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్తకు ఆ పార్టీ అండగా నిలిచింది. ప్రమాద బీమా పరిహారంగా రూ ఐదు లక్షల రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు. వివరాల్లోకెళితే 15వ వార్డుకు చెందిన కొమ్మిశెట్టి సత్తిబాబు అనపర్తిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. యువకునికి భార్య పిల్లలు ఉన్నారు. కుటుంబానికి ఆదరవయిన సత్తిబాబు మృతితో కుటుంబ సభ్యులు దిక్కులేని వారు అయిపోయారు. అయితే గతంలో టీడీపీ కార్యకర్తగా పనిచేస్తున్న సత్తిబాబుకు పార్టీ సభ్యత్వంతో పాటు టీడీపీ ప్రమాద బీమా నమోదు చేయించారు. అదే ఇప్పుడు ఆ కుటుంబానికి ఆదరవు అయింది. బీమా పరిహారం అందించేందుకు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీవర ప్రకాష్ లు బాధితుడి ఇంటికి వెళ్లారు. కుటుంబ సభ్యులను పరామర్శించే మృతుడు భార్యకు పరిహారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సత్తిబాబు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కష్టకాలంలో తమ



కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే వేగుళ్ళకు కృతజ్ఞతలు తెలియజేశారు. కష్టకాలంలో టీడీపీ సభ్యత్వమే తన కుటుంబానికి బరోసా అయిందని భార్య నాగదుర్గ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు మత్సా నాగబాబు, పట్టణ మాజీ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, 15వ వార్డు కౌన్సిలర్ గ్రంధి వీరవెంకట శ్రీనివాస్, వార్డు టీడీపీ అధ్యక్షులు పాలచర్ల వెంకన్నబాబు, గున్న శ్రీను, శిరంగు ఈశ్వరరావు, కాశిన కాశీవిశ్వనాథం, ఎమ్.సూర్య ప్రకాష్, వాదా ప్రసాదరావు, అల్లూరి రామకృష్ణ చౌదరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరిడమ్మ దేవస్థానంలో అన్నదానం

**పెద్దాపురం, పెన్ పవర్, మే 25:**
భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం వారం వారం ఈ అన్నదాన



కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి తెలిపారు. అలాగే భవిష్యత్తులో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ ఎస్.వెంకటరమణ, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్న అధికారులు



వి.ఆర్.పురం పెన్.పవర్.మే 25

మండలంలోని చిన్న మట్టపల్లి పంచాయితీ పరిధిలోని గుండుగూడెం, చింతరేగుపల్లి,తదితర గ్రామాలో పోలవరం బాధితుల సమక్షంలో పంచాయితీ సర్పంచ్ పిట్టా రామారావు పిసా కమిటీ ఉపాధ్యక్షులు కోటం జయరాజు మాట్లాడుతూ ఆర్.అండ్.ఆర్.పి.డి.ఎఫ్.లో మృతి చెందిన వారి పేర్లు వస్తే వాటికి డెత్ సర్టిఫికెట్ ఆల్ డా క్యుమెంట్స్ జిరాక్స్ లు తీసి అధికారులకు ఇస్తే తీసుకోకుండా మృతి చెందిన వారి పేర్లును మేము తీసుకో అని అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు.ఎందుకంటే మృతి చెందిన ఐదు ఆరు నెలలైనా వాళ్ల పోలవరం అర్హులు కాదా అని మేము కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ ఉద్యోగ విధులలో పనిచేయుచున్న అధికారులకు తెలియదా తెలిసి కూడా కావాలనే కొంతమంది నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. మన జిల్లా కలెక్టర్,చింతూరు ఐ.టి.డి.ఏ.పి.ఓ.అపూర్వ భరత్,ఈ సమస్య పై దృష్టి పెట్టాలని,ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని పోలవరం బాధితులు ద్వారా కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్టా రామారావు,పిసా కమిటీ సభ్యులు కోటం జయరాజు,సోడి రామారావు,పాయం సత్యనారాయణ, పిట్టా టింకు,కరుణాకర్, మడివి దుర్గారావు,కట్టి రామారావు,ఉయక లక్ష్మణరావు,పిట్టా లక్ష్మయ్య,పిట్టా శంకర్,కుంజా రామారావు,ముర్రం వి.రాజులు మడివి బాలరాజు,కోటం పాండురాజు,పిట్టా రాముడు, గుండుగూడెం,చింతరేగుపల్లి,పోలవరం బాధితులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2న తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా



తాడేపల్లిగూడెం, పెన్ పవర్,మే 25:

ప్రభుత్వ హామీలు అమలు చేయాలని కోరుతూ జూన్ రెండో తేదీన తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీతారాంప్రసాద్ తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో ఒకటిన్నర సెంటు ఇచ్చి పేదవారిని ఆదుకోవాలని కోరారు. స్థానిక సిపిఐ కార్యాలయం కపర్ది భవన్లో కె ఎస్ ఎన్ కాలనీశాఖ సమావేశం నాగరాజు నాగలక్ష్మి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో ఇళ్ల స్థలాల కోసం అర్జీలు పెట్టుకున్న అర్జీదారులంద రితో ధర్నా నిర్వహిస్తామ న్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం, నిరుద్యోగుల కు నిరుద్యోగ భృతి, ఉపాధి హామీ పథకం, పెన్షన్లు ,రేషన్ కార్డులు హామీ ఇచ్చి ఒక రేషన్ కార్డులు మాత్రమే ప్రకటించడం అన్యాయమని విమర్శించారు. రేషన్ కార్డుల్లో కూడా తొలగింపులు లేకుండా ఉన్నాయని దాని వల్ల ప్రజల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం సరిగా అమలు కానందున కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అకాల వర్షాలు రైతుల పాలిటశాపాలుగా మారాయిని ప్రభుత్వం వెంటనే కలగజేసుకొని రైతులకు న్యాయం చేయాలన్నారు. పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరావు మాట్లాడుతూ పట్టణంలో ప్రజల మౌలిక సౌకర్యాలు పూర్తి కావడం లేదన్నారు. డ్రైన్లు పాడైపోయి రోడ్ల పై మురుగునీరు పారుతోందని తెలిపారు. పారిశుద్ధ్యం సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు . దీనిపై కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తెలిపారు. కార్మిక నేత కపర్ది వర్ధంతి, నటుడు మాదాల రంగారావు జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేఎస్ఎన్ కాలనీ శాఖ కార్యదర్శిగా నాగరాజు నాగలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో వడ్డాది మేరీ, వల్లూరు కనకదుర్గ, కె .లక్ష్మి, జే.పోలమ్మ, ఎన్. వర్మ, పాల్గొన్నారు.

# మద్యం షాపులు నిబంధనలు పాటించాలి

## ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు



సీతానగరం, పెన్ పవర్, మే25:

మద్యం దుకాణాల వద్ద ఓపెన్ డ్రింకింగ్ చేస్తే కేసులు నమోదు చేస్తాం అని కోరుకొండ సర్కిల్ ఎస్సై శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం సీతానగరం మండలంలోని మూడు మద్యం దుకాణాలను ఎక్సైజ్ సి ఐ. శ్రీనివాస్ బాలాజీ ఆదేశాల మేరకు ఎస్సై శ్రీనివాసరావు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడుతూ మద్యం దుకాణాల వద్ద ఎక్సైజ్ శాఖ అధికారులుగా నిఘా పెట్టారు అని సాధారణ తనిఖీలలో భాగంగా మద్యం దుకాణాల క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగింది అని అన్నారు. మద్యం దుకాణాలు అన్ని కూడా ప్రభుత్వం విధించిన నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం దుకాణాల్లో ధరలు పట్టిక రికార్డులు ఇతర నిబంధనలను పరిశీలించారు, ప్రైవేటు మద్యం దుకాణాలు ప్రభుత్వ నిబంధన ప్రకారం విక్రయించాలని ఆదేశించారు. దుకాణాలు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే నిర్వహించాలని సమయపాలన పాటించని మద్యం దుకాణాలు పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు,అలాగే మద్యం దుకాణాలు వద్ద ఓపెన్ డ్రింకింగ్ చేస్తే కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ముఖ్యంగా మద్యం అమ్మకాలు ఎమ్ ఆర్ పి ధరలకే అమ్మకాలు జరపాలని సూచించారు. వీటిలో ఏ నిబంధనలు పాటించక పోయినా ఐదు లక్షల రూపాయల జరిమానాతో పాటు షాప్ లైసెన్స్ కూడా రద్దు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు.

# రీసైక్లింగ్ ను అరికట్టండి

## రేషన్ డీలర్లకు ఎమ్మెల్యే హితవు



తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మే 25:

రేషన్ డీలర్లను ప్రభుత్వంలో భాగస్వాములను చేసి బాధ్యతలను అప్పగించా మని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ అన్నారు. తద్వారా రీసైక్లింగ్ లేకుండా పిడిఎఫ్ బియ్యం నేరుగా పేదవాడి కడుపు నింపగలదని తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రేషన్ డీలర్లు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నెలాఖరు వరకు రేషన్ షాపుల వద్ద సరుకులు తీసుకునే అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటింటికి ఫ్రీ డెలివరీ అని మోసం చేసిన గత ప్రభుత్వాలకు భిన్నంగా నేడు నెల మొత్తం రేషన్ కార్డు పై పేదవారికి పిడిఎస్ బియ్యాన్ని అందించేందుకు రేషన్ డీలర్లు వారి సేవలను అందిస్తారన్నారు. ప్రజలు ఎక్కడ నుంచైనా రేషన్ బియ్యం తీసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. పిడిఎఫ్ బియ్యం సక్రమమైన మార్గంలో అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. తాడేపల్లిగూడెం మండల రేషన్ డీలర్లు అధ్యక్షులు నాగార్జున, ప్రధాన కార్యదర్శి పరిమి రామావతారం, కోశాధికారి కవిటపు రామకృష్ణ, కార్యదర్శి గంధం బాబు, పెంటపాడు మండల అధ్యక్షులు తాతాజీ, ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు, జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపోలు వీర రాఘవులు ఉన్నారు.

# కాలువ ఆధునీకరణ పనులు పరిశీలన



తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మే25:

తాడేపల్లిగూడెం మండలం నవాబు పాలెం లో జరుగుతున్న కాలువ ఆధునీకరణ పనులను స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామనారు. సాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నవాబుపాలెం నుంచి ముత్యాలమ్మపురం వరకు రూ.27.17 లక్షలతో ఏలూరు కాలువ పనులు చేస్తున్నామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం కాలువలలో గాని చెరువుల్లో గాని చెంచాడు మట్టి తీయకుండా రైతులకు సాగునీరు అందించడంలో వైఫల్యం చెందిందని అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రైతులకు ఏం కావాలో అన్ని పనులు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్, నాయకులు పైబోయిన రఘు, పాలూరి వెంకటేశ్వ రరావు, ఎఇఇ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో కార్డెన్ సెర్చ్

పెద్దాపురం, పెన్ పవర్, మే 25 :

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పెద్దాపురం పట్టణంలో ఎస్ఐ వి. మౌనిక ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గృహాలు, పరిసర ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఎవరైనా మారణాయుధాలు, పేలుడు పదార్థాలు కలిగివుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలంతా ఐకమత్యంతో ఉండి పట్టణ, గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అలాగే గ్రామాల్లో కొత్త వ్యక్తులు, అనుమానితులు సంచరిస్తే వెంటనే ఆవిషయాన్ని తమ దృష్టికి తేవాలని కోరారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహానాడు విజయవంతానికి కృషి చేయాలి



పెద్దాపురం, పెన్ పవర్, మే 25 :

కడప జిల్లాలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. స్థానిక సుధా కాలనీలో గల తన క్యాంపు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో ఆదివారం మహానాడు పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్న మహానాడు పండగకు పెద్దాపురం నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు. ఈ సందర్భంగా మహానాడుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, తోటకూర శ్రీనివాస్, ఎలిశెట్టి నాని, తదితరులు పాల్గొన్నారు.

# నందీశ్వరునికి ప్రదోషకాల అభిషేకం



పెద్దాపురం, పెన్ పవర్, మే 25:

పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో కొలువైన శ్రీ రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో నందీశ్వరునికి వైశాఖ బహుళ త్రయోదశి పురస్కరించుకొని పలు పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సూర్యాస్తమయం తర్వాత ప్రదోష కాలంలో వేద మంత్రోచ్ఛా రణల నడుమ నందీశ్వరస్వామికి పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలుతో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పుష్పాలంకరణ, పంచహారతులు, తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండి తులు ఆరాధ్యుల చిరంజీవిరావు ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ పూజా కార్యక్రమాలను అధిక సంఖ్యలో భక్తులు హాజరై వీక్షించి తరించారు. అనం తరం భక్తులకు ప్రసాద వితరణ గావించారు.

# ఆంధ్రా అబ్బాయి... అమెరికా అమ్మాయి వివాహ వేడుక



పెద్దాపురం, పెన్ పవర్, మే 25:

ప్రేమకు హద్దులు, సరిహద్దులు ఉండవంటారు. మనసులు కలిసిన మనుషులను ఏదీ విడదీయలేదంటారు. అది ఒక ఇంద్రజాలం. రెండు క్షణాలతో అంతమయ్యేది అంతకన్నా కాదు. ఒక్కమాటలో చెప్పాలంటే ఏ బంధమూలేని తొలి సంబంధమే ప్రేమ. అది ఒక అనిర్వచనీయ మధురానుభూతి. దానిని నిజంగా మనసుపెట్టి చూడగలిగితే, మనస్ఫూర్తిగా ఆస్వాదించగలిగితే ఆది అంతం లేని అమరానందమే. కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం పులిమేరు గ్రామానికి చెందిన తుమ్మల అభి గత 10 సంవత్సరాలుగా అమెరికాలోని సియాటెల్ లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్?గా పనిచేస్తున్నాడు. అక్కడ పనిచేస్తున్న కింబర్లీ అనే యువతితో ఆయనకు పరిచయం ఏర్పడింది. అలా ఏర్పడిన స్నేహం కాస్తా కొన్ని రోజులకు ప్రేమగా మారింది. ఒకరికొకరు తమ ఇష్టాయిష్టాలను తెలుసుకుని ఇద్దరు ప్రేమించుకున్నారు. ఇక పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. దీనికి ఇరు కుటుంబాలు కూడా అంగీకారం తెలిపాయి. దీంతో అబ్బాయి స్వగ్రామమైన పులిమేరులో ఆదివారం వీరి వివాహం హిందూ సాంప్రదాయ పద్ధతిలో నిర్వహిం చారు. అమెరికా అమ్మాయి ఆంధ్ర అబ్బాయి వివాహ వేడుకను చూసేందుకు పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. ఈ వేడుకకు అమెరికా నుంచి పెళ్లి కుమార్తె తల్లిదండ్రులు, వారి బంధువులు కూడా హాజరయ్యారు. ప్రేమను గెలిపించుకొని బంధంతో ఒక్కటవ్వడంతో ఆ జంట ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. ఈ వివాహానికి డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఈరోజు నుండే అడ్డతీగల శ్రీ సోమాలమ్మ జాతర



అడ్డతీగల ,పెన్ పవర్, మే25 :

మండల కేంద్రమైన అడ్డతీగల లో గ్రామ దేవత, అమ్మలను కన్న అమ్మ,చల్లని తల్లి,మాతృ శ్రీ సోమాలమ్మ తల్లి అమ్మవారి గరగలు ప్రతిష్ట మే 26 సోమవారం జరుగు తుందని కమిటీ వారు తెలియజేశారు. మే 26 నుండి 30వ తేదీ వరకు అమ్మవారి జాతర అలాగే 26 సోమవారం సాయంత్రం అమ్మవారి ఊరేగింపు కొయ్య బొమ్మలు, లక్క బొమ్మలు, తీన్మార్, గరగాటలు, శక్తి వేశధారణలు, బ్యాండ్ మేళములతో అమ్మవారి గరగలు గ్రామ పురవీధుల్లో దర్శనమిస్తాయి. కార్యక్రమం, 28 వ తేదీన బుధవారం నైవేద్యాలు సమర్పణలు జరుగుతాయని కమిటీ వారికి తెలియజేశారు.కావున భక్తులు అందరు అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావలిసిందిగా కమిటీ సభ్యులు కోరారు.

# బస్సును ఢీ కొట్టిన మోటార్ సైకిల్ లిస్ట్

వై రామవరం, పెన్ పవర్, మే 25:




ఎదురుగా వస్తున్న బస్సును మోటార్ సైకిల్ ఢీకొట్టడంతో త్రుటిలో ఘోర ప్రమాదం తప్పిందని, ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఏలేశ్వరం నుండి వై.రామవరం వస్తున్న ఆర్టీసీ బస్సును, పనసల పాలెం నుండి చవిటి దిబ్బలు ఫంక్షన్ కి వెళ్తున్న యువకులు మోటార్ సైకిల్ తో ఢీకొట్టడంతో స్వల్ప గాయాలయాన్ని తెలిపారు. పనసల పాలెం గ్రామానికి చెందిన ఆర్ రమణారెడ్డి, పి.నాగిరెడ్డిలకు స్వల్ప గాయాలు కాగా వై.రామవరం సామాజిక ఆరోగ్య కేంద్రం కు తరలించి ప్రథమ చికిత్స చేసి, అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ ఆసుపత్రికి తరలించారు అని తెలిపారు. బస్సు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో తృటీలో ఘోర ప్రమాదం తప్పిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

# మరిడమ్మకు బంగారు ముక్కుపుడక బహూకరణ

పెద్దాపురం, పెన్ పవర్, మే 25 :

పెద్దాపురం పట్టణంలో కొలువైన మరిడమ్మ అమ్మ వారికి దాతలు రూ. 3,80,000/- విలువైన బంగారు ముక్కుపుడక బహుకరించినట్లు దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి తెలిపారు. తుని పట్టణానికి చెందిన బర్ల కృష్ణ గంగరాజు, మాధవీలత కుటుంబ సభ్యులు అమ్మవారికి అందజేసినట్లు తెలిపారు. తొలుత దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో దాతల కుటుంబ సభ్యులకు స్వాగతం పలికారు. అమ్మ వారి దర్శనానంతరం వేద పండితులు వారికి ఆశీర్వ చనం చేసి, అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.



## మరిడమ్మ జాతర మహోత్సవాల
# పోస్టర్ ఆవిష్కరణ

పెద్దాపురం, పెన్ పవర్, మే 25 :
భక్తులపాలిట కొంగు బంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆషాఢమాస జాతర మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని మరిడమ్మ దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి



తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతర మహోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆదివారం ఆవిష్కరించారు. దేశవ్యాప్తంగా ఎంతో విశిష్టత కలిగిన మరిడమ్మ అమ్మవారిని దర్శించుకు నేందుకు లక్షలాదిగా భక్తులు తరలి వస్తారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, టిడిపి నాయకులు నూనె రామారావు, రంధి సత్యనారాయణ, అడబాల కుమారస్వామి, తోటకూర శ్రీనివాస్, ఎలిశెట్టి నాని, కొత్తిం వెంకట శ్రీనివాసరావు (కోటి), బడుగు శ్రీకాంత్, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి చెరుకువాడకు
# హుస్సేన్ బీబీ శుభాకాంక్షలు

పెనుమంట్ర, పెన్ పవర్, మే-25:



వైకాపా పిఏసి (పొలిటికల్ అడ్వైజర్ కమిటీ) మెంబర్ గా నియమితులైన మాజీ మంత్రి, ఆచంట మాజీ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాధరాజుకి రాష్ట్ర నూర్ భాషా ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘ మహిళా అధ్యక్షురాలు షేక్ హుస్సేన్ బీబీ ఆదివారం తాడేపల్లిగూడెంలోని ఆయన నివాసం కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీబీ మాట్లాడుతూ రాజకీయ రంగంలో మంచి అనుభవజ్ఞులైన శ్రీ రంగనాథ రాజుకు పిఏసి సభ్యులుగా అవకాశం ఇవ్వడం అభినందనీయం అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పథకాలు అమలులో పూర్తిగా ప్రజలను మోసం చేసిందని అన్నారు. రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో వైకాపా జెండా ఎగరడం ఖాయం అన్నారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై రోజురోజుకు మరింత వ్యతిరేకత పెరుగుతుంది అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించగలత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

# పుష్కలంగా నిధులు.. పుష్కరానికి పనులయ్యేనా!

### అభివృద్ధికి ఎదురుచూపులు
### అయినా ఆరంభంకాని పనులు
### అఖండ గోదావరి ప్రాజెక్టు జాప్యం
### పట్టించుకోని అధికారులు

(రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 25 :
అఖండ గోదావరి ప్రాజెక్టుకు పుష్కలంగా నిధులు వచ్చినా.. పనులు ఆరంభించడంలో అధికారులు జాప్యం చేస్తుండడం చర్చనీయా ంశమవుతోంది. గత పుష్కరాల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా బోటు మీద గోదావరి నదిలో పయ నించి పర్యాటరంగానికి ఇది చాలా అనువైన ప్రాంతమని భావించారు. వెంటనే అఖండ గోదావరి ప్రాజెక్టు పేరిట రూ.100 కోట్లు మం జూరు చేస్తున్నామని ప్రకటించారు. అఖండ గోదావరి టూరిజానికి సంబంధించిన ప్రధాన కార్యాలయం కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ మేరకు అనుకున్నదే తడ వుగా రీజినల్ కార్యాలయం పెట్టారు. అధికా రినీ నియమించారు. ఉభయగోదావరి జిల్లాల్లో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయ డానికి , హేవలాక్ బ్రిడ్జిని ఆకర్షణీయంగా తీర్చిదిద్దడా నికి ఉపక్రమించారు. కానీ తర్వాత ప్రభుత్వం



మారడంతో అఖండ గోదావరి ప్రాజెక్టుతో పా టు, కార్యాలయం ఎత్తేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయంతో నారా చంద్ర బాబు నాయకత్వంలో కూటమి విజయం సా ధించడం,ఆయన ముఖ్యమంత్రి కావడం తెలి సిందే. ఈ నేపథ్యంలో మళ్లీ అఖండ గోదావరికి ప్రాణం పోశారు. పైగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రిగా రాజమహేంద్రవరానికి చెందిన కం దుల దుర్గేష్ ఉన్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వ స్కీమ్ సాసాతో రూ.94 కోట్లు శాంక్ష న్ చేశారు. నిధులు వచ్చేశాయి. ఈ ప్రాజెక్టు కింద రాజమహేంద్రవరం పుష్కరఘాట్‌ను ఆధ్యాత్మికంగా, పర్యాటక కళ ఉట్టిపడేలా తీర్చి దిద్దనున్నారు. డిజైన్లు సిద్ధమైనట్టు సమాచారం. ఇటీవల టెండర్లు ఖరారు చేశారు. ఇక్కడ మ్యూజిక్ టవర్, నక్షత్ర స్థంభం, ఓం సింబల్, నదిలో నీళ్లు తాగున్నట్టు ఏనుగు విగ్రహాలు.. పలు అభివృద్ధి పనులు చేయనున్నారు. నిధు లున్నా ఇంకా పనులు ఆరంభించలేదు. వచ్చేది వర్షాకాలం, వరదల సమయం కావడంతో పు ష్కరఘాట్‌లో పనులకు ఆటంకం కలుగు తుం ది. అఖండ గోదావరి ప్రాజెక్టు కింద హేవలాక్ బ్రిడ్జిని పర్యాటక కట్ట డంగా అభివృద్ధి చేయ డం, కడియం నర్సరీల్లో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం, కడియపులంక కాలువలో బోట్ షికారు,నిడదవోలు కోట సత్తెమ్మ గుడి వద్ద భక్తుల వసతి భవనం,శెట్టిపేట వద్ద కా లువలో బోట్ షికారు వంటి పనులు ఉన్నా యి. ఇంకా టెండర్లు పిలవలేదు. పనులైతే పుష్కరాల నాటికి ప్రభుత్వం యోచించినట్టుగా ఈ ప్రాం తం అభివృద్ధి చెందుతుంది.

## తుల్యభాగా నదిలో దూకి
# విద్యాకమిటీ చైర్మెన్ మృతి

కాజులూరు,పెన్ పవర్,మే25:



మండల పరిధిలోని గొల్లపాలెం జెడ్పీ హైస్కూల్ విద్యాకమిటీ చైర్మెన్, మండల వర్తక సంఘం సభ్యుడు కొల్లుశెట్టి సత్యం(43) (పాలావు సెంటర్ స్వామి) కరప మండలం గొర్రిపూడి వద్ద తుల్యభాగ నదిలో దూకి శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటనకు సంభందించి పోలీసులు, స్థానికులు తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. స్వామి శనివారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో తన మోటారు బైక్ తో వెళ్లి బైక్, సెల్ ఫోన్, చెప్పులు రోడ్డుపై వదలి వంతెనపై నుంచి తుల్యభాగా నదిలో దూకేశాడు. ఆపై ఊపిరాడక కేకలు వేయటంతో సమీపంలోని కాలువ రేవులో బట్టలు ఉతుకుతున్న మహిళలు, స్థానికులు ఎవరో నీటిలో దూకినట్టు గమనించి బైక్, సెల్ ఫోన్ ఆదారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని స్వామికోసం వెతికే ప్రయత్నం చేసారు. రాత్రి సమయం కావటంతో అతని ఆచూకీ దొరకలేదు. విషయం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు తెలియడంతో జిల్లా కలెక్టర్ దృష్టిలో పెట్టి, మంత్రి అధికారులను ఆదేశించారు. దీంతో జిల్లా కలెక్టర్ సాన్ మోహన్ చొరవ తీసుకుని ,ఎన్ డీ ఆర్ ఎఫ్ బృందాలలతో వెతికించేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం పోలీసులు,రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో కాకినాడ రెస్క్యూటీమ్ వచ్చి హైస్పీడ్ బోట్లతో కాలువను జల్లెడ పట్టారు. దీంతో సాయంత్రం సమయంలో తణుకువాడ, గొర్రిపూడి గ్రామల సరిహద్దులో స్వామి మృతదేహం లభించింది. పోలీసులు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్వామి కి భార్య, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. స్వామి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుడు స్వామి



అందరితో అలవోకగా కలిసి ఉంటాడని స్వామి మిత్రులు తెలిపారు. కరప పోలీసులు బాడీని పోస్ట్ మార్టం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు కరప పోలీసులు, రాజకీయ నేతలు, తదితరులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నేడు యధావిధిగా పిజిఆర్ఎస్
## - జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 25:
ప్రజా సమస్యల పరిష్కార కోసం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ మే 25 వ తేదీ సోమవారం రోజున యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం "1100 – మీకోసం కాల్



సెంటర్" కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు, నమోదైన మీ అర్జీ యొక్క స్థితిగతులు తెలుసుకో వచ్చునని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో అదే విధంగా డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు, జిల్లా, డివిజన్ మండల, మునిసిపల్ క్షేత్ర స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. ప్రజలు వ్యయ ప్రయాసలుపడి ప్రభుత్వ కార్యాలయాలకు వొచ్చి ఫిర్యాదు చెయ్యకుండా "1100" టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా తమ సమస్యలను తెలియ చేయడం ద్వారా, గతంలో అందచేసిన అర్జీల స్థాయి కూడా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. సత్వర పౌర సేవలను పొందేందుకు 9552300009 ఈ గవర్నెన్స్ ను తమ సెల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలని జిల్లా ప్రజలకి కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## డ్రైన్లు తవ్వకాలను పరిశీలించిన
# ఇరిగేషన్ నీటి సంఘం ప్రతినిధులు

ఆలమూరు, పెన్ పవర్,మే 25:
ఆలమూరు మండలంలో జరుగుతున్న మురుగునీటి కాలువల తవ్వకాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఆలమూరు సాగునీటి డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి ఆధ్వర్యంలో నర్సిపూడి మీడియం డ్రైన్ తవ్వకాలు గత వారం రోజులుగా సాగుతున్నాయి. పంట భూముల్లో ని మురుగనీరు సక్రమంగా వెళ్లేందుకు మీడియం డ్రైన్ తవ్వకాలు చేయాలని ప్రతిపాదనలో భాగంగా నర్సిపూడి మీడియం డ్రైన్ కు నీటిపారుదల సేకరించి రూ 17 లక్షలు నిధులు కేటాయింపు



చేశారు. దీంతో డ్రైన్ తవ్వకాలు చేపట్టారు. నర్సిపూడి మీడియం డ్రైన్ తవ్వకాలను ఆదివారం నీటిపారుదల శాఖ డ్రైన్స్ విభాగం డిప్యూటీ ఇంజనీర్ పోచారావు, ఏవి సుబ్రహ్మణ్యం, చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి పరిశీలించారు. అనంతరం జొన్నాడ–పెనికేరు డ్రైన్ తవ్వకాలు చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి ఆధ్వర్యంలో జరుగుతున్న తవ్వకాల పనులను అధికారులు పోచారావు,సుబ్రహ్మణ్యం పరిశీలించారు. రైతులు, నీటి సంఘం అధ్యక్షుడు గారపాటిల సహకారంతో చేపట్టిన ఈ తవ్వకాలు ప్రభుత్వ నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

# ఘనంగా మాస శివరాత్రి పూజలు

కిర్లంపూడి, పెన్ పవర్,మే 25:
కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ విజయేశ్వరి సమేత విశ్వనాధ ఈశ్వరస్వామి వారి దేవస్థానంలో ప్రతినెలా నిర్వహిస్తున్న మాస శివరాత్రి పూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయంలో హెూమం



తోపాటు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని,తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు.

# మా గ్రామ అభివృద్ధికి సహకరించండి
## మడికి గ్రామ టిడిపి అధ్యక్షుడు సుబ్బరాజు





ఆలమూరు, పెన్ పవర్,మే25 :
ఆలమూరు మండలం మడికి గ్రామ అభివృద్ధికి మీ సహకారాలు అందించాలని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొండపాటి సుబ్బరాజు కోరారు. ఆలమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలుగా ఎన్నికైన ఈదల సత్యనారాయణమూర్తి (సత్తిబాబు), సలాది నాగేశ్వరరావులను మడికి టిడిపి అధ్యక్షుడు దొండపాటి సుబ్బరాజు ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు కలిసి శాంతికి ప్రతిరూపమైన మొక్కను బహుకరించి పూలమాలతో సత్కరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని, మడికి టిడిపి కంచుకోట పదిలంగా ఉందని, అలాగే మీ సహకారాలతో మా మడికి గ్రామాన్ని మరింత అభివృద్ధి పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి కృష్ణ, టీవివి సుబ్బు, పాలూరి బుల్లబ్బాయి, మల్యాల రాజేష్, చెల్లబోయిన శ్రీనివాసు, కొత్తపల్లి సూరిబాబు, సత్తినేటి అప్పన్న, సూరంపూడి పట్టాభి రామయ్య, యు గిరీశం, యు సామ్యూల్ రాజు, గుత్తుల శ్రీను, పిల్లి రాంబాబు, గంగిశెట్టి సూర్యనారాయణ, గుడాల సుబ్రహ్మణ్యం పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# ఉచితంగా మెగా వైద్యశిబిరం





టీ నర్సాపురం, పెన్ పవర్,మే 25:
బొర్రంపాలెంలో హైస్కూల్లో ఫర్ ద పీపుల్ యూత్ ఆధ్వర్యంలో విజయవాడ మణిపాల్ హాస్పిటల్ వారుచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ శిబిరం నీ బొమ్మగాని బాలకృష్ణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ శిబిరం లో క్యాన్సర్ మరియు గుండెకు సంబంధిత పరీక్షలు మరియు బీపీ షుగర్ జనరల్ కేసులు చూడడం జరిగింది. 190 మందికి పైగా ఈ శిబిరంలో గుండె మరియు క్యాన్సర్ పరీక్షలు చేయించుకున్నారు. కన్వీనర్ కలపర్తి విజయ్ మాట్లాడుతూ మెడికల్ క్యాంపు చాలా మందికి ఉపయోగపడింది అని సంతోషం వ్యక్తం చేశారు. యువత సమాజం పట్ల ఎంతో కొంత బాధ్యతగా వ్యవహరించాలని అదే విధంగా రానున్న కాలంలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేస్తామని కార్యక్రమంలో వీర్రాజు, సూర్య,సురేష్,రాజేష్, అనిల్, మరియు యువత, తదితరులు పాల్గొన్నారు.



# పెదపళ్ళలో భారీ అన్న సమారాధన కార్యక్రమం

ఆలమూరు, పెన్ పవర్,మే 25:
హనుమజ్జయంతి వేడుకల్లో భాగంగా మండలం లోని పెదపళ్ళ శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద ఆదివారం భారీ అన్న సమా రాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.

పెదపళ్ళతో పాటుగా చుట్టుపక్కల గ్రామాల నుంచి సుమారు 3వేల మంది భక్తులు, గ్రామస్తులు తరలివచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.